క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కవిటి: మండలంలోని రాజపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మరమ్మతులు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రాజపురం, కవిటి, జల్లుపుట్టుగ, కపాసుకుద్ధి, నెలవంక, బెలగాం, శిలగాం, సహలపుట్టుగ, గొర్లిపాడు, జగతి, కొజ్జిరియా, కరపాడు పంచాయతీ పరిధిలో గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సాయం


సాయమందిస్తున్న సభ్యులు

కవిటి: ఇచ్ఛాపురం మండలం సన్యాసిపుట్టుగ కేంద్రంగా పనిచేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ప్రతినిధులు శుక్రవారం కవిటి మండలం వడ్డి జల్లుపుట్టుగ గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధి బాధితుడు దశరధి దొళాయికి రూ. 10 వేలు సాయం అందించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాసుపత్రి త్యాగరాజు, సావాడ గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘన సరికాదు

పలాస: గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు ప్రొటోకాల్ తప్పక పాటించాలని బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొడ్డపాడు రైతు భరోసా కేంద్రాల్లో టీడీపీ కార్యకర్తల ద్వారా స్థానిక అధికారులు విత్తనాలు పంచిపెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకున్న ఎంపీటీసీ, సర్పంచ్ ఉండగా గ్రామానికి ఎటువంటి ప్రజాప్రాతినిధ్యం లేని వ్యక్తులతో పంపిణీ చేస్తే సహించేది లేదన్నారు.

పారదర్శకంగా సరుకుల సరఫరా

కంచిలి: ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరకులను పారదర్శకంగా పంపిణీ చేయాలని పలాస ఆర్డీఓ భరత్‌నాయక్ ఆదేశించారు. కంచిలి తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరి మధ్య సమన్వయం లోపించడం వల్ల కొన్ని సందర్భాల్లో కార్డుదారులు సరకులు సక్రమంగా అందక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితి మారాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఎంవీకేఎస్ రవి, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇన్‌చార్జి కె.మహేష్, ఆర్ఐ అపర్ణ, మండల సర్వేయర్ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన


అవగాహన కలిగిస్తున్న రిసోర్సుపర్సన్

కోటబొమ్మాళి : సమాజంలో ప్రతి వ్యక్తి బ్యాంకింగ్ సేవలపై అవగాహన కలిగి ఉండాలని కర్నూలుకు చెందిన సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఎస్ఎస్‌టీ) స్వచ్ఛంద సంస్థ రిసోర్సు పర్సన్ ఎ.హరినాథ్, యూనియన్ బ్యాంకు ప్రతినిధి ఎస్.యుగంధర్ కోరారు. శుక్రవారం కోటబొమ్మాళి వంశధార కళాశాలలో విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బి.అశోక్, ఎం.అప్పలనాయుడు పాల్గొన్నారు.

హుదూద్ ఇళ్ల పరిశీలన


మాట్లాడుతున్న ఆర్డీఓ భరత్‌నాయక్

సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీలో నిర్మాణంలో ఉన్న హుదూద్ ఇళ్లను ఆర్డీఓ భరత్‌నాయక్, తహసీల్దార్ విజయకుమార్ శుక్రవారం పరిశీలించారు. నిర్మాణాలు పూర్తికావడానికి అంచనాలు సిద్ధం చేయాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, హౌసింగ్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, మండల సర్వేయర్ డొంబురు పాల్గొన్నారు.

ఘనంగా రెయ్యిబోడమ్మ ఆలయ వార్షికోత్సవం

నందిగాం: మండలంలోని పెంటూరు, నరేంద్రపురం మధ్య నల్లచెరువు గట్టుపై వెలసిన రెయ్యిబోడమ్మతల్లి ఆలయ పదో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు రోజేటి బోసుబాబు, మేడేపల్లి రమేష్‌బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు జరిగాయి.

దేశిబట్టి పనులు ప్రారంభం

కాశీబుగ్గ: కాశీబుగ్గ నుంచి వజ్రపుకొత్తూరు వెళ్లే వంశధార కాలువలతో పాటుగా కాశీబుగ్గలోని దేశిబట్టిలో ఇరిగేషన్ అధికారులు శుక్రవారం పనులు ప్రారంభించారు. వర్షాలు కురుస్తుండటంతో పాటు సాగునీటి ప్రవాహానికి ఎటువంటి ఇబ్బందులు కలకూడదని ముందస్తు పనులు చేపట్టారు. పిచ్చిమొక్కలు, మట్టిని జేసీబీతో తొలగించారు.

ఆరోగ్య యోగం


కవిటి: ఇద్దివానిపాలెంలో యోగా చేస్తున్న విద్యార్థులు


ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



టెక్కలి: బూరగాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ప్రతి రోజూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పలు సంస్థల కార్యాలయ ఆవరణల్లో సిబ్బంది, విద్యార్థులు యోగాసనాలు వేశారు. చిన్నారులు సూర్యనమస్కారాలు, యోగా విన్యాసాలతో ఆకట్టుకున్నారు. యోగా ప్రముఖ్యతను వక్తలు వివరించారు.


ఇచ్ఛాపురం రూరల్: 'యోగా డే' ఆకృతిలో ఈదుపురం పాఠశాల విద్యార్థులు


కంచిలి: ఎస్.ఆర్.సి.పురం పాఠశాలలో యోగా ప్రమిదల దీపాలు వెలిగించి ధ్యానం చేస్తున్న విద్యార్థులు


వజ్రపుకొత్తూరు రూరల్: కొండపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో..


కాశీబుగ్గ: హేపీ యోగాడే అక్షరాలతో పలాస సత్యసాయి విద్యార్థులు


కాశీబుగ్గ: లొద్దబద్రలో యోగా చేస్తున్న ఎంపీపీ స్కూల్ విద్యార్థులు


టెక్కలి: యోగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు


టెక్కలి: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో యోగా గురువులు చంద్రశేఖర్, ఉషారాణిలను సన్మానిస్తున్న యాజమాన్యం


కోటబొమ్మాళి: కేజీబీవీలో యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు


సోంపేట: బారువ డిగ్రీ కళాశాల ఆవరణలో యోగాసనాలు వేస్తున్న దృశ్యం


టెక్కలి: జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో యోగా చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి తేజ చక్రవర్తి


ఇచ్ఛాపురం: యోగా దినోత్సవంలో సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు, మున్సిపల్ కమిషనర్ రమేష్


ఇచ్ఛాపురం: జూనియర్ సివిల్ జడ్జి పరేష్‌కుమార్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేస్తున్న న్యాయవాదులు


కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకుల యోగా


కవిటి: రాజపురం ఏపీ మోడల్ స్కూల్లో యోగా చేస్తున్న విద్యార్థులు



కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలబాలికల ఆసనాల ప్రదర్శన


రాజపురం బాలికోన్నత పాఠశాలలో ఆసనాల ప్రదర్శన


కాశీబుగ్గ: పలాసలో యోగా చేస్తున్న ఆర్డీఓ భరత్ నాయక్


సంతబొమ్మాళి: కేజీబీవీలో యోగా చేస్తున్న విద్యార్థులు


ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేశుపేట పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు


ఇచ్ఛాపురం: ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో ఇంగ్లీష్ అక్షరమాల రూపంలో యోగా


కవిటి: రాజపురం బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిని మోస్తూ యోగా చేస్తున్న సాహస బాలుడు


ఇచ్ఛాపురం రూరల్: నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో యోగా చేస్తున్న యువత


కాశీబుగ్గ: మందస వెలుగు కార్యాలయం వద్ద ఆసనాలు వేస్తున్న ఉద్యోగులు


కాశీబుగ్గ: రామకృష్ణాపురంలో యోగా చేస్తున్న విద్యార్థులు

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

నందిగాం: వరి విత్తనాలు వేసే ముందు శుద్ధి చేయడం ద్వారా తెగుళ్లు నివారించవచ్చని నందిగాం వ్యవసాయాధికారి శ్రీకాంత్‌వర్మ అన్నారు. శుక్రవారం మొండ్రాయివలసలో రైతులకు విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. సూడోమోనాస్ జీవ రసాయనాన్ని కిలో విత్తనాలకు 10 గ్రాములు చొప్పున కలపాలని సూచించారు. కార్యక్రమంలో వీపీఏ ప్రగడ వాసవి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏఓ శ్రీకాంత్ వర్మ

ఖరీఫ్ వరి విత్తనాల పంపిణీ


పలాస: విత్తనాల పంపిణీ చేస్తున్న దృశ్యం


బెలగాంలో విత్తనాలు అందిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: వ్యవసాయశాఖ ద్వారా పంపిణీ చేస్తున్న ఖరీఫ్ వరి విత్తనాల్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. శుక్రవారం ఆర్.బెలగాం ఆర్బీకే ఆవరణలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, సర్పంచ్ మద్దిలి అన్నపూర్ణ, ధర్మాన చిరంజీవి, నేతలు ధూపాన నేతాజీ, బి.తుంబయ్య, దాలయ్య, రామచంద్రు, గిరి, దాసు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

పలాస: మండలంలోని బొడ్డపాడు రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిక్కర ఢిల్లీరావు, సార జోగారావు, మామిడి కమలమ్మ, ఖగేశ్వరరావు పాల్గొన్నారు.

కాలువల్లో పూడిక తీత పనులు

పలాస: మండలంలోని వంశధార శివారు కాలువల్లో శుక్రవారం పూడిక తీత పనులు అధికారులు, నాయకులు ప్రారంభించారు. పలాస మండలం మోదుగులపుట్టి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సకాలంలో రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, తమ్మినాన గంగారావు, అంబటి కృష్ణమూర్తి, అవ్వగాన దశరథ, అవుగాన షణ్ముఖరావు, మాళి, గొనప నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.


మోదుగులపుట్టి వద్ద పూడికతీత పనులు ప్రారంభిస్తున్న నేతలు

పకడ్బందీగా సామాజిక తనిఖీలు

కవిటి: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలు పారదర్శకంగా చేపట్టాలని ఏపీడీ సీహెచ్ శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం కవిటి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎస్ఆర్‌పీ ఇ.పున్నమినాయుడు ఆధ్వర్యంలో సమావేశమై సిబ్బందికి సూచనలిచ్చారు. సమావేశంలో ఎంపీడీఓ కె.శ్రీనివాస రెడ్డి, ఈఓపీఆర్‌డీ శివాజీ పాణిగ్రాహి, ఏపీఓ టి. మోహనరావు పాల్గొన్నారు.

నేడు పెంటూరులో శ్రీనివాస కల్యాణోత్సవం

నందిగాం: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టులో భాగంగా నందిగాం మండలం పెంటూరు గ్రామంలో శనివారం శ్రీనివాస కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు వేంకటేశ్వర ఆలయ ధర్మకర్తలు నారాయణరావు, జనార్దనరావు, కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం అన్నమాచార్య కీర్తనలు, హరికథ అనంతరం కల్యాణం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

నందిగాం ఎంపీడీఓగా రాజారావు



నందిగాం : నందిగాం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా(ఎఫ్ఏసీ) తుల రాజారావు నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన శివప్రసాద్ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేయడంతో ఆ స్థానంలో ఈవోపీఆర్‌డీగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజారావును నియమించారు.

అంబులెన్స్ సేవలపై ఆరా

కాశీబుగ్గ: పలాస మండలం కేంద్రంలోని 108 ప్రభుత్వ అంబులెన్సును జిల్లా అధికారి బి.హరిప్రసాద్, డివిజన్ అధికారి గండేపల్లి జగన్నాథరావు శుక్రవారం పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో బి.తారకేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, సత్యం, వెంకటరావు, మోహనరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.


అంబులెన్సును పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

'రాజకీయ కక్షతోనే ట్రాక్టర్ సీజ్'

కంచిలి: రాజకీయ కక్షతోనే తన ట్రాక్టర్‌ను సెబ్ అధికారులు సీజ్ చేశారని వైఎస్సార్‌సీపీకి చెందిన బొగాబెణి ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహేంద్రతనయ గెడ్డ నుంచి ఇసుక తీసుకొస్తుండగా రాజకీయ కక్షతో పట్టుకొని కేసు నమోదు చేసి కంచిలి పోలీస్ స్టేషన్‌కు తరలించారని, మూడు రోజుల కిందటే మందస పోలీస్ స్టేషన్ నుంచి రిలీజ్ చేయించిన తన ట్రాక్టర్‌ను మళ్లీ సీజ్ చేయడం దారుణమన్నారు. ఈ విషయమై సోంపేట ఎస్ఈబీ సీఐ ఆర్. జైభీమ్ వద్ద ప్రస్తావించగా, తమకు ఉన్నతాధికారుల నుంచి ఇసుక అక్రమ రవాణాపై గట్టి నిఘా పెట్టాలని ఆదేశాలు వచ్చాయని, దీని ప్రకారం కేసు నమోదు చేసి, ట్రాక్టర్‌ను సీజ్ చేశామని స్పష్టం చేశారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేవన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి: మండలంలోని జె.నారాయణపురం గ్రామానికి చెందిన కాళ్ల అప్పన్న, పెద్ద అంపురం గ్రామానికి చెందిన ఏదూరు నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయా మృతుల కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనతోపాటు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, నేతలు దుర్గాసి ధర్మారావు, లడ్డుకేశవ పాత్రో, సర్పంచ్ యారడి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, మద్ది అప్పారావు, లింగం కేశవరావు తదితరులు పాల్గొన్నారు.


పెద్ద అంపురంలో మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు